

కళాశాలల్లో అడ్మిషన్లను పెంచాలి

తాడ్వాయి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలను కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్ల రిజిస్టర్‌లను పరిశీలించారు. అడ్మిషన్ల సంఖ్య పెంచాలని అధ్యాపకులకు సూచించారు. అధ్యాపకులు సమయ పాలన పాటించాలని తెలిపారు. ఇప్పటి నుంచే కళాశాలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా ప్రయత్నించాలని అధ్యాపకులకు సూచించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ యూసుఫ్ హుస్సేన్, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.



ప్రవహిస్తున్న లింగంపేట పెద్దవాగు

జిల్లాలో మోస్తరు వర్షం

కామారెడ్డి టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలో గడిచిన 24 గంటల్లో పలు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. జిల్లాలో అత్యధికంగా గాంధారి మండలంలో 58.8 మి.మి, పల్వంచ మండలం ఇసాయిపేటలో 46.0, నస్రూల్లాబాద్ 43.5, తాడ్వాయిలో 39.3 మి.మి, కామారెడ్డిలో 37.3మి.మి, మాచారెడ్డి మండలం లచ్చపేటలో, సదాశివనగర్‌లో 35.5, బీర్కూర్ 35మి.మి, డోంగ్లీలో 28.3మి.మిలు, భిక్కనూరు 26.8 మి.మిలు, బీబీపేట 23.5 మి.మిల వర్షపాతం నమోదైంది.


లింగంపేట పెద్దవాగుకు జలకళ


లింగంపేట: లింగంపేట మండల కేంద్రంలోని పెద్ద వాగుకు జలకళ సంతరించుకుంది. గత రెండు మూడు రోజులుగా వర్షాలు పడుతుండడంతో పెద్దవాగులోకి ఇతర ప్రాంతాల నుంచి నీరు వచ్చి చేరడంతో పెద్ద వాగు ప్రవాహం ప్రారంభమైంది. గత నాలుగైదు సంవత్సరాల కాలంలో ఇంత తొందరగా పెద్దవాగులోకి నీరు వచ్చి చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం ముందుగానే ప్రారంభమవడంతో పాటు ఇప్పటికే పడవలసిన వర్షం కంటే ఎక్కువగా పడడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నారు. బోరుమోటార్ల వద్ద నాటు వేయడం ప్రారంభించారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మండల అధికారి

తాడ్వాయి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో బుధవారం మండల అభివృద్ధి అధికారి తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. ఇందులో ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డుల.. ఏరివేత!





- ఆరు నెలలుగా రేషన్ తీసుకోని వారిపై దృష్టి
- జిల్లావ్యాప్తంగా 2.53 లక్షల రేషన్‌కార్డులు
- ఇందులో ఇప్పటి వరకు 1,620 రేషన్‌కార్డులు అనర్హులుగా గుర్తింపు
- వీటిలో 2,669 మంది లబ్ధిదారులు
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న విచారణ
- విచారించి ప్రభుత్వానికి నివేదించిన సంబంధిత శాఖ
- ప్రభుత్వ ఆదేశాలతో తొలగించే అవకాశం

కామారెడ్డి, జూలై 2(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డు కలిగిన పేద, మధ్య తరగతి ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. అయితే కార్డులు ఉన్న చాలా మంది నెలల తరబడి బియ్యం తీసుకోవడం లేదు. ఇలాంటి కార్డులను అనుమానాస్పదంగా గుర్తించిన ప్రభుత్వం అనర్హులను ఏరి వేయాలని భావిస్తోంది. ఆ దిశగా సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. అనర్హుల లెక్కలు తీస్తోంది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1,620 మందిని గుర్తించి అధికారులు వారి కోటా బియ్యాన్ని నిలిపివేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాలో 2.53 లక్షల రేషన్‌కార్డులు

కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 578 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఇందులో ఆహారభద్రత కార్డులు 2,34,730 ఉండగా, అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 17,664, అన్నపూర కార్డులు 901 ఉన్నాయి. ఈ కార్డులకు గాను ప్రతీనెల 4,700 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. ఆహార భద్రత కింద ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు చొప్పున సరఫరా చేస్తున్నారు.

అనర్హులను తొలగించేలా..

రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు మార్చి నెల నుంచి ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. అయితే ఇందులో అనర్హులు ఉన్నట్లు గుర్తించి వారిని తొలగించే దిశగా చర్యలు చేపడుతోంది. 360 డిగ్రీల సాంకేతిక సహాయంతో కొంత మంది ఒకే ఆధార్ నెంబర్ కలిగిన కార్డుదారులు రెండు చోట్ల బియ్యం తీసుకుంటున్నట్లుగా గుర్తించింది. వీరితో పాటు ఆరు నెలలుగా బియ్యం తీసుకోని వారి వివరాలు సైతం సేకరించింది. వందేళ్లు దాటిన వారు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు, మరణించిన వారు సైతం అందులో ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఏటా జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్రలోనూ కార్డులు కలిగి ఉన్నట్లు నిర్ధారించారు. ఆయా కార్డుల్లోని సభ్యులను అనుమానితులుగా గుర్తించి ఏరివేయాలని నిర్ణయించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి విచారణ చేస్తున్నారు. అనర్హులుగా తేలితే వెంటనే వారి కార్డులను తొలగిస్తారు.

1,620 రేషన్‌కార్డులు అనర్హులుగా గుర్తింపు

జిల్లాలో మొత్తం 2.53 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో 1,620 కార్డులు అనుమానాస్పదంగా ఉన్నాయని గుర్తించారు. ఈ కార్డులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించారు. ఈ కార్డు పరిధిలో 2,669 మంది సభ్యులు ఉన్నారు. వీరిపై క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే ఈ విచారణ పూర్తికావడంతో ప్రభుత్వాలకు సంబంధితశాఖ అధికారులకు నివేదించారు. ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇస్తే అది పాటిస్తామని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

డేంజర్ స్పాట్

- భిక్కనూరు చర్చి చౌరస్తా వద్ద నిత్యం ప్రమాదాలు
- రోడ్డుకు ఇరువైపులా అసంపూర్తిగా సర్వీస్ రోడ్డు
- బ్రిడ్జి నిర్మించాలని గత చాలా సంవత్సరాలుగా డిమాండ్



7

అంతా కలిసికట్టుగా..

- కులమతాలకు అతీతంగా పండుగలు
- ఆదర్శంగా నిలుస్తున్న గండివేట్ గ్రామం
- గ్రామస్థులంతా కలిసి కందూరును నిర్వహించుకోవడం ఆనవాయితీ
- రేపటి నుంచి కాసిందుల సవాల్ ఉత్సవాలు



7

మద్యం సీసాలు.. రైతుల పాలిట శాపాలు

- రైతులకు, మూగజీవాలకు పొంచి ఉన్న ప్రమాదం
- పంట పొలాల్లో సిట్టింగులు ఏర్పాటు చేసుకుంటున్న మద్యం ప్రియులు



7



సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

బాన్సువాడ టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకన్న ముందు సొంత బిడ్డల్లాగా చూసుకుంటామని హామీ ఇచ్చి మరిచిపోయిందని మండిపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సమస్యలు కొట్టుమిట్లాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత 10 సంవత్సరాల నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట సామగ్రి లేదని, పక్కా భవనాలు లేవని, ఆయాలు కూడా లేరన్నారు. అరకొర వసతుల నడుమ అంగన్‌వాడీ కేంద్రాలు నడపాలంటే టీచర్లు నానా ఇబ్బందులు నడుతున్నారన్నారు. తక్షణమే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించయాలని, లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు మహాదేవి, శివగంగ, రేణుక, గౌరమ్మ, శివజ్యోతి, సవిత తదితరులున్నారు.



అంతంపల్లిలో కుల సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి

మాచారెడ్డి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మాచారెడ్డి మండలంలోని అంతంపల్లి, లక్ష్మీరావులపల్లి గ్రామాల్లో తన సొంత నిధులతో చేపట్టిన కుల సంఘాలు, ఆలయాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కుల సంఘాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని, ప్రతీ గ్రామంలో తన సొంత నిధులతో దేవాలయాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణ సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు హారిక, సాయి, భరత్, యాదవ్‌గౌడ్, కళ్యాణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



లబ్ధిదారులకు నిర్మాణ పత్రాలను అందిస్తున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని 13వ వార్డు టెక్రియాల్‌లో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని గృహ నిర్మాణశాఖ అధికారుల సూచనలు మేరకు నాణ్యతగా త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు త్వరగా నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయ్‌పాల్‌రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహ నిర్మాణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిర సౌర గిరిజల వికాసం ఎంతోగానో ఉపయోగకరం

ఇందిర సౌర గిరిజల వికాస పథకం ఆర్‌ఎఫ్‌ఆర్ పట్టాలను కలిగి పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఎంతగానో ఉపయోగకరమని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట భూములను లాభసాటి వ్యవసాయానికి అనుకూలంగా మలిచేందుకు ఇందిర సౌర గిరిజన వికాసం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో గిరిజన పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు బోరుమోటార్, సోలార్ పంప్‌సెట్లు మంజూరు చేసి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి వాటి ద్వారా కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసుకుని అభివృద్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఈ పథకం కోసం సంబంధిత మండల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో నిఖిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఆర్డీఓ వీణ, గిరిజన అభివృద్ధి అధికారి సతీష్‌యాదవ్, డీపీఓ మురళి, డీఏఓ తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణులకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మహిళ, శిశు సంక్షేమశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పౌష్టికాహార లోప పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్‌వాడీ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వేడి ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను విజిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇక నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరు తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సీడీపీఓలు, సూపర్‌వైజర్‌లు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పోక్సో కేసులో ఒకరికి 20 ఏళ్ల జైలు

- రూ.60 వేల జరిమానా
- ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): లింగంపేట మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన అక్కరేని శ్రీకాంత్‌కు పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.60 వేల జరిమానాను న్యాయమూర్తి విధించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. 2022 జూలై 2న లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎప్పటిలాగే రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించాడు. రాత్రి 10 గంటల సమయంలో లేచి చూడగా తన 14 ఏళ్ల మైనర్ కుమార్తె కనిపించకుండా పోవడంతో చుట్టుపక్కల గాలించాడు. ఎటువంటి సమాచారం లేకపోవడంతో మరునాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. గ్రామంలో డ్రైవర్‌గా పనిచేసే శ్రీకాంత్ మైనర్ బాలికతో పరిచయం ఏర్పరుచుకున్నాడు. ఆమెను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి ఫోన్ నెంబర్ తీసుకుని తరచుగా మాట్లాడుతూ ఆమెను వేధించేవాడు. బాలికకు ఫోన్‌చేసి ఇంట్లో నుంచి బయటకు రమ్మని చెప్పి బైక్‌పై మేడ్చల్ జిల్లా డబిల్‌పూర్ వద్దకు తీసుకెళ్లి అక్కడ కూడా లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కుటుంబీకులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకుని 2022 జూలై 6న లింగంపేట పోలీసుస్టేషన్ వద్ద వదిలి పరారయ్యాడు. ఈ విషయంలో సాక్ష్యాలను సేకరించి తదుపరి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయడంతో విచారణ చేసి జిల్లా న్యాయమూర్తి వరప్రసాద్ నిందితుడికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మద్నూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాల నియంత్రణ లక్ష్యంగా ఎస్పీ రాజేష్‌చంద్ర ఆదేశం మేరకు కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని పోలీసు కళాబృందం సభ్యులు తెలిపారు. బుధవారం మండలంలోని మేనూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సైబర్ నేరాలపై, షీ టీం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్స్ నియమింపబడ్డారని తెలిపారు. అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులు అధికంగా మోసపోతుండటం బాధాకరమని మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. పోలీసుశాఖ నుంచి ఎలాంటి వాట్సాప్ వీడియో కాల్స్ చేయాలని, కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండటానికి అప్రమత్తతే ప్రధాన ఆయుధమని సూచించారు. అదేవిధంగా మహిళలకు వేధించినట్లయితే షీ టీం సభ్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ ఎస్సై విజయ్ కొండ, ఆలా బృందం సభ్యులు తిరుపతి, ప్రవీణ్, శేషారావు, సాయి బాబా, పరశురాం, రామాగౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

బిచ్కుంద, జూలై 2(ఆంధ్రజ్యోతి): భూ భారతి గ్రామసభల్లో భూమి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను విచారణ చేపట్టి పరిష్కరించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి గ్రామసభల రికార్డులను పరిశీలించారు. మండల స్థాయిలో పరిష్కరించే దరఖాస్తులు కాకుండా జిల్లా ఉన్నతాధికారులకు పరిష్కరించే నివేదికలు రూపంలో పంపించి త్వరితగతిన కృషి చేయాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, నయాబ్ తహసీల్దార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లు ఆవరణలో మొక్క నాటుతున్న జాయింట్ కలెక్టర్

25 లోగా ధాన్యం మిల్లింగ్ పూర్తి చేయాలి

పెద్ద కొడప్‌గల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆయా గ్రామాల పరిధిలో గల రైస్ మిల్లర్ల యజమానులు ఈ నెల 25 లోగా ధాన్యం మిల్లింగ్‌ను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల సిద్ధి వినాయక ఇండస్ట్రీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విక్టర్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరంకు సంబంధించిన ధాన్యం మిల్లింగ్ చేయడంలో కొన్ని మిల్లర్ల వారు వెనుకబడి ఉన్నారన్నారు. వీరంతా ఈ నెల 25 లోగా ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యం అందజేయాలని సూచించారు. మిల్లులో బియ్యం తీసే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మిల్లు ఆవరణలో డిఎస్‌వో మల్లిఖార్జున్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిటిలు ఖలీద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రామారెడ్డిలో ఎమ్మెల్యే పర్యటన

రామారెడ్డి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండల కేంద్రంతో పాటు గోకుల్ తండా, గిద్ద గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గురువారం ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ మండల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు మానాల పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మానాల మోహన్‌రెడ్డి

ఏర్గట్ల, జులై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన జింక అనిల్ తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర కోఆపరేటి యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, మాజీ జడ్పిటీసి గుల్లె రాజేశ్వర్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, రవి రెడ్డి, రేండ్ల రమేష్, మునీర్, రొక్కెడ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఘనంగా పీర్ల పండుగ



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూలై2(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌తో పాటు పట్టణంలోని పలు వార్డులలో మండలంలోని పలు గ్రామాలలో మొహర్రం పండుగను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పీర్లను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పీర్ల పండుగలో భాగంగా బుధవారం 5వ రోజు కావడంతో శక్కర్‌నగర్‌లోని పీర్లను ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. డప్పువాయిద్యాల మధ్య పీర్ల పండుగను నిర్వహించారు. పీర్లపండుగ ఊరేగింపులో కుల, మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు.

7న ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలి



వేల్పూర్‌లో జెండా గద్దె నిర్మాణ స్థలం పరిశీలిస్తున్న మోచీ సంఘం సభ్యులు

వేల్పూర్, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఈనెల 7న గ్రామ గ్రామగ్రామాన షెడ్యుల్ కులాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరపాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివరాజు మాదిగ తెలిపారు. బుధవారం వేల్పూర్‌లో మోచీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండాగద్దె నిర్మాణానికి స్థలాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ స్థాపించి 31 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా జులై 7న జెండాను ప్రతీ గ్రామంలో ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రశాంత్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా మోచీ సంక్షేమ కార్యదర్శి సుధాకర్, కేతన్, రాహుల్, వంశీ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సర్వగల్ల రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.రవీందర్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా పోరాటం చేసిన మన బిడ్డలకు దాని ప్రతిఫలాలు ఇప్పుడు అందాయని, అనేక అడ్డంకులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాపయ్య, పండరి, హన్మండ్లు, రాములు, నిఖిల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన గల్ఫ్ మృతదేహం



అన్వేష్ (ఫైల్)

కమ్మర్‌పల్లి, జూలై 2: (ఆంధ్రజ్యోతి) మండలంలోని హసాకొత్తూర్ గ్రామానికి చెందిన జుబరాత్ అన్వేష్ (27) ఉపాధి నిమిత్తం నెలరోజులక్రితం ఓమన్ వెళ్లి గత 15 రోజులక్రితం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ విషయమై కంపెనీవారు పట్టించుకోకపోవడంతో మృతదేహం అక్కడి ఉండిపోయింది.ఈవిషయం కుటుంబసభ్యుల ద్వారా తెలుసుకున్న రాష్ట్రఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి ముత్యాల సునీల్ కుమార్, గల్ఫ్ కన్వీనర్ భీమ్‌రెడ్డి స్పందిస్తూ ప్రత్యేక చర్యతీసుకుని ఇండియన్ ఎంబాసీతో సంప్రదించడంతో మృతదేహం బుధవారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయానికి చేరగా ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో అన్వేష్ మృతదేహం సాయంత్రం స్వగ్రామం హసాకొత్తూర్ చేరింది. కుటుంబసభ్యులు అశ్రునయనాలతో అంత్యక్రిలు జరిపించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మృతునికి తల్లి, తండ్రి ఉన్నారు.

ఆలయాల్లో చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

● నగలు, నగదు స్వాధీనం.. రిమాండ్‌కు తరలింపు



చోరికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న భీమ్‌గల్ సీఐ

కమ్మర్‌పల్లి, జూలై 2: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలోని పలు ఆలయాల్లో చోరికి పాల్పడిన వ్యక్తిని బుధవారం అరెస్టుచేసి ఆతనివద్ద నగలు, నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ, కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామశివారులోని ఎల్లమ్మఆలయంతో అదేగ్రామంలోని పెద్దమ్మ, పోచమ్మ ఆలయాల్లో, ఎర్గట్ల మండలం తొర్తి గ్రామంలోని శుక్రవారందేవి ఆలయం, కమ్మర్‌పల్లిలోని గుండ్లకుంట హనుమాన్ ఆలయాల్లో వరుస దొంగతనాలు జరుపగా ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. కాగాబుధవారం మండలకేంద్రంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒకవ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా కరీంనగర్ జిల్లాకొత్తపల్లి మండలం రేగుర్తీ గ్రామానికి చెందిన తూర్పాటి కనకయ్యగా చెబుతూ.. ఆలయాల్లో చోరీకి పాల్పడింది తానేనని ఒప్పుకున్నాడని తెలిపారు.అతని వద్దనుంచి రూ.2వేల7వందల నగదుతో పాటు వెండి బంగారు ఆభరణాలు రికవరీచేసి ఆర్మూర్ కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈకేసు చేదించడంలో కృషిచేసిన ఐడి పార్టీ కానిస్టేబుల్ షౌకత్అలీ, నవీన్ చంద్ర,వినయ్‌లను భీమ్‌గల్ సీఐ పొన్న సత్యనారాయణ అభినందించినట్లు తెలిపారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



మోర్తాడ్‌లో విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తున్న హెచ్‌ఎం



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

భీమ్‌గల్,జూలై2 (ఆంధ్రజ్యోతి):పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.ఈకార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్‌యూఐ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ రహమాన్, ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లావైస్ ప్రెసిడెంట్ రహమాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, విద్యను బోధించిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు బాలమల్లు, అరుణ్, జాన్సన్, ఆనందం, ఎన్ఎస్‌యుఐ శ్రీకాంత్, అత్రిష్ యాదవ్, శివ, అంజి,నిఖిల్, సన్నీ, సోను పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని నీలా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీమతి దేవత యమున గారి మిత్ర గ్రూప్ సభ్యులతో పాటు పతంజలి యోగా సెంటర్ వినాయక్ నగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్‌లను ఎంఈవో కట్ట ఆంజనేయులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్, ప్రధానోపాధ్యాయులు శ్రీరాం, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగన్న, రాజశ్రీ, సాయిబాబా, గ్రామ పెద్దలు సద్దాం, సుధాకర్ పాల్గొన్నారు.

మోర్తాడ్: మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, వర్క్ బుక్కులను ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన 76 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ప్రభాకర్,ఉపాధ్యాయులు రమణచారి,సాగర్, నర్సింహామూర్తి, సీఆర్‌పీలు సాయిరాం, సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ వరలక్ష్మీ పాల్గొన్నారు.

బాన్సువాడటౌన్:మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు 2025 - 26 విద్యాసంవత్సరానికి గాను బుధవారం మండల విద్యాధికారి నాగేశ్వరరావు అభ్యసన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , సిబ్బంది , సీఆర్‌పిలు , తదితరులున్నారు.

ఇస్సాపల్లిలో యూరియా కోసం రైతుల పడిగాపులు



ఇస్సాపల్లిలో యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు

ఆర్మూర్ రూరల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం ఆలూర్ సొసైటీ పరిధిలోని ఇస్సాపల్లిలో బుధవారం రైతులు యూరియా కోసం పడిగాపులు గాశారు. ఉదయం నుంచే రైతులు యూరియా కోసం క్యూ కట్టి చెప్పులు, రాళ్ల వరుసలో పెట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా యూరియా లారీలు తక్కువగా రావడంతో కొరత ఏర్పడింది. వరినాట్లు వేసే సమయం కావడంతో యూరియాకు డిమాండ్ పెరిగింది. అంతేకాకుండా మొక్కజొన్న సైతం యూరియా వేయడానికి రైతులు సొసైటీ గోదాం ముందు ఎట్టకేలకు ఆలూర్ సొసైటీకి ఒక లారీ లోడు యూరియా రావడంతో ఒక్కో రైతుకు నాలుగు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. గురువారం మరో రెండు లారీలు యూరియా రానుందని రైతులందరికి పంపిణీ చేస్తామని సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ రైతులకు తెలిపారు.

ముప్కాల్:మండలంలోని రైతుల కు సొసైటీ ద్వారా ఎరువులను అందజేస్తామని ఏవో సాయి కృష్ణ తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలోని ఎరువుల గోదాం వద్ద బుధవారం ఉదయం రైతులు యూరియాకోసం పడిగాపులుగాశారు. విషయం తెలుసుకున్న ఏవో సాయికృష్ణ అక్కడికి చేరుకొని గోదాంను తెరిపించి రైతు లకు యూరియా బస్తాలను పంపిణీ చేయించా రు. రైతులందరికి సరిపడా యూరి యా అందుతుందని ఈ విషయంలో ఆందోళన కు గురికావద్దని ఆయన కోరారు.రైతులందరికి యూరియా బస్తాలను పంపిణీచేశారు.అవరమైన మేరకే యూరియాను రైతులు వాడాలని ఏవో సూచిం చారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



పడిగెల్ సమావేశంలో మాట్లాడుతున్న జీపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

వేల్పూర్, జూలై2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని జీపీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు కార్మికులకు పిలుపునిచ్చారు. మండలంలోని పడిగెల గ్రామంలో పంచాయితీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం కోసం ఎనిమిది గంటల పని యదావిదంగా అమలు చేయాలని ఆయన కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఈనెల 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టడం జరుగుతుందన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలు కార్మికులకు వర్తింపజేయాలన్నారు. వేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. చెప్పులు, బట్టలు, నూనె, గ్లౌజులు ఇతర పరికరాలు ఇవ్వాలని ప్రతీ కార్మికుడి మీద ఇన్సురెన్సు కట్టాలని ఆయన ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల కమిటి అధ్యక్షుడు నరాటి లక్ష్మణ్, నాయకులు భూమన్న, రాజేశ్వర్, పోచన్న, నర్సయ్య, బాబురావు, వెంకవ్వ, బాగ్య, అనంత్, తదితరులున్నారు.

రుద్రూరు: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని, జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొననున్నట్లు గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం రుద్రూరు ఎంపీడీవో భీమ్‌రావుకు సమ్మె నోటీస్ అందజేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులను కష్టాల పాలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నన్నేసాబ్, యూనియన్ మండలాధ్యక్షుడు అశోక్, కార్మికులు సురేష్, సాయిలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

డొంకేశ్వర్, జూలై2 (ఆంధ్రజ్యోతి): మండలంలో సాగు చేస్తున్న పంటలకు సరిపోయే యూరియా అందుబాటులో ఉందని రైతుల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డొంకేశ్వర్ మండల వ్యవసాయాధికారి మధుసుదన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఆందోళన చెందకుండా అవసరం ఉన్న మేర యూరియాను తీసుకు వెళ్లాలని సూచించారు.

జాకోరాలో ఇద్దరికి ఇందిరమ్మ బిల్లు

వర్ని,జూలై 2(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం జాకోరా గ్రామంలో బుధవారం ఇద్దరికి రూ.10 లక్షల ఇందిరమ్మ ఇల్లు బిల్లును అందజేయడం జరిగింది. బేగారి గంగామణి, అనిశవ్వలకు ఈబిల్లును అందజేశారు.త్వరలో ఇల్లునిర్మాణం పూర్తి చేసి అర్హత పొం దాలని అధికారులు సూచించారు. బిల్లు మంజూరు పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఎన్నిక

బోధన్‌రూరల్,జూలై2(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఎన్నికలో ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ప్రతాప్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పూర్ణ ప్రసాద్, కోశాధికారి విజయ్ కుమార్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో బోధన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ బసవేశ్వర్ రావు, కొడాలి కిషోర్, శ్రీనివాస్ రావు, శ్రీదర్, రవీందర్ పాల్గొన్నారు.

గుర్తింపు ఉన్నచోటనే కళాశాలను నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలి

పెర్కిట్, జూలై2 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలంలోని చేపూర్ లో క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో గుర్తింపు పొందిన క్షత్రియ జూనియర్ కళాశాల పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీ పాత క్షత్రియ కళాశాల భవనంలో నిర్వహిస్తున్నారని సీవీఆర్ కళాశాల యాజమాన్యం గిరిరాజ్ డీఐఈవోకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కమ్మర్‌పల్లి,జూలై 2: (ఆంధ్రజ్యోతి) రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుధవారం కమ్మర్‌పల్లి లో స్థానిక పోలీలు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరగాల్లు కొత్తకొత్త రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా మహిళల ఫోటోలతో ఇట్టేఆకర్శిచేవిధంగా మోసాలకు పాల్పడుతు లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని ఇట్టి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆవగాహన కల్పించారు. అలాంటి వెబ్‌సైట్లు, లింక్‌లు ఓపన్ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్మైల్ ద స్కూల్‌కు మోస్ట్‌ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు

ఆర్మూర్ టౌన్, జూలై2 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన స్మైల్ ద స్కూల్ మోస్ట్ ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డును అందుకున్నట్లు స్కూల్ డైరెక్టర్ రఫీక్ గోహర్ తెలిపారు. మంగళవారం బొంబాయిలోని నోవటేల్ హోటల్‌లో ఇంటర్ నేషనల్ గ్లోరీ అవార్డు 2025 స్టార్స్ ఆఫ్ ఇండియా, వికనెక్ట్ ఫిల్మ్స్ అండ్ ఎంటర్టైన్ మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి పాల్గొనగా టాలీవుడ్, బాలీవుడ్ తమన్నా బాటియా చేతుల మీదుగా మోస్ట్ ఇన్నోవేట్ స్కూల్ అవార్డును అందుకు న్నామని స్కూల్ డైరెక్టర్ రఫీక్ గోహర్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ఆర్మూర్‌టౌన్, జూలై2 (ఆంధ్రజ్యోతి):ఇస్సాపల్లి గ్రా మా నికి చెందిన శెట్‌పల్లి ముత్తెన్న అనారోగ్యంతో బాధపడడంతో కాంగ్రెస్ ని యోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఎల్‌వోసీని అందజేశారు. ముత్తెన్న అనా రోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు.రూ.2లక్షల 50వేలు ఎల్‌వోసీ కాపీని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ టెస్టులో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు



డొంకేశ్వర్‌లో కృష్ణసాయిగౌడ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

డొంకేశ్వర్, జూలై2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్టులలో డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామానికి చెందిన కృష్ణసాయి గౌడ్ రెండవ ర్యాంకు సాధించినందుకు గాను డొంకేశ్వర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థిగా కృష్ణసాయి గౌడ్ రాష్ట్రంలో పాఠశాల కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా చాటినందుకు అభినందిస్తు ఆయనను పాఠశాల హెచ్‌ఎం సురేష్ కుమార్ సిబ్బందితో కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా సాధించ వచ్చని కృష్ణసాయిగౌడ్ నిరూపించారని ఆయనను ఆదర్శంగా తీసు కొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగ వచ్చని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్‌కుమార్, గంగా రెడ్డి, వెంకటరమణ, అశోక్, సాయికుమార్, రాజేశ్వర్, సాగర్‌రవి, కిరణ్, సాయిలు, గంగాదర్,మంజులరాణి,అలివేణిమంగమ్మ, విజయలక్ష్మీ ,చంద్ర కళ, లావణ్యసుమిత్ర పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం

ఆర్మూర్‌రూరల్ , జూలై2 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ప్రభు త్వ జూని యర్ కళాశాలలో బుధవారం వనమహోత్సవంలో భాగంగా అధ్యాపకులు మొక్కలు నాటారు. కళాశాల ఆవరణ, పరిసరా ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు చంద్రశేఖర్, నరేష్, విజయలక్ష్మీ, సుభాష్, గంగాదర్, చంద్ర మోహన్, నిఖిల్, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

టెన్త్ ఇంటర్ దూరవిద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కమ్మర్‌పల్లి,జూలై 2: (ఆంధ్రజ్యోతి) మధ్యలో బడి మానివేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్ ద్వార 2025-26 విద్యాసంవత్సరంలో పదవతరగతి, ఇంటర్‌మీడియట్ చదివేందుకునే ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవాలని కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పసుపుల సాయన్న ఒక ప్రకటనలో తెలిపారు. దరకాస్తులు చేసుకోవడానికి ఈనెలాఖరువరకు అవకాశంఉందని తెలపారు. పదోతరగతి దరకాస్తుల కొరకు ఇదివరకు చదివిన పాఠశాలకు సంబంధించిన ఆవిద్యార్థియొక్క టీసీ, బోనాఫైడ్ లేదా తహసీల్దార్ ద్వారా జారీచేయబడిన బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, కులద్రువీకరణ పత్రం,రెండు పాస్‌పోట్ ఫోటోలు రెండుసెట్లుగా జిరాక్స్‌లు సమర్పించాలన్నారు.

● ఇంటర్ చదవాలనుకున్నవిద్యార్థులు

ఇంటర్‌మీడియట్ పరీక్షలు రాయలనుకున్న విద్యార్థులు టెన్త్ మెమో, టీసీ, కులద్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోట్ ఫోటోలు రెండు సెట్లుగా సమర్పించాలన్నారు. అదనపు సమాచారం కోసం 8790465456, 9515167500 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

బీర్కూర్‌లో క్లీన్ అండ్ గ్రీన్

బీర్కూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం పలు కాలనీల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీడీవో మహబూబ్, పంచాయితీ కార్యదర్శి గంగారాంతో కలిసి పారిశుద్య నిర్వహణ పనులను పరిశీలించారు. బీర్కూర్‌లో ఆయా కాలనీల్లో మురికి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో దోమలు, ఈగల వృద్ధి చెందాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయితీ వారు పారిశుద్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ చేపట్టి మురికి కాలువలను శుభ్రం చేయిస్తున్నారు. అలాగే తాగునీరు సరఫరా పైపులు లీకేజీలు లేకుండా అరికట్టాలని సూచించారు.

పోరాడి సాధించుకున్న చట్టాలను రక్షించుకుందాం

● అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు కైరి దేవగంగు



మోర్తాడ్‌లో సమ్మె కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడి టీచర్లు

మోర్తాడ్, జూలై2 (ఆంధ్రజ్యోతి): కార్మికులు పోరాడి సాధించుకున్న తమ హక్కులను రక్షించుకుందామని అంగన్‌వాడి జిల్లా అధ్యక్షురాలు కైరి దేవగంగు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కార్యాలయంలో ఈనెల 9న జరిగే సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా దేవగంగు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు, ఆశవర్కర్లు, మధ్యాహ్న బోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, బీడీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చారని ఆమె అన్నారు. 9న జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని దేవగంగు పిలుపునిచ్చారు. సమ్మెను విజయవంతం చేయడానికి మండల సమన్వయ కమిటిని ఏర్పాటు చేశామని కన్వీనర్‌గా జ్యోతి, కోకన్వీనర్‌గా శాంతి, సభ్యులుగా మాజీద్, శారద, హరిక, సుమలత, ప్రేమలత లను ఎన్నుకోవడం జరిగిందని దేవ గంగు తెలిపారు. సమావేశంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు జ్యోతి, చంద్రకళ, జమున, అనురాధ, మమత, సమత పాల్గొన్నారు.

ఆర్మూర్ డిపో నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

పెర్కిట్,జూలై2 (ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ డిపో నుంచి పుణ్యక్షేత్రం అరుణాచలంకు ఈనెల 8వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేక బస్సు బయల్దేరునని డిపో మేనేజర్ రవికుమార్ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు బయల్దేరి కాణిపాకం, వేలూర్‌లోని గోల్డెన్ టెంపుల్ దర్శనాలు చేసుకొని అరుణాచలానికి 10 తేదీన ఉదయం చేరుకొనెను. గిరిప్రదక్షణ, దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో జోగులాంబ శక్తి పీఠం దర్శనం చేసుకొని, 11వతేదీన రాత్రి పదిగంటలకు ఆర్మూర్ చేరుకుంటుందని తెలిపారు.ఈ యాత్రకు గాను పెద్దలకు ఐదువేల ఒక్కవంద, పిల్లలకు రెండువేల ఆరు వంద రూపాయలు చార్జీలు ఉంటాయని తెలిపారు.

అంటు వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

జుక్కల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలం బంగారు పల్లి గ్రామంలో గత నాలుగు రోజుల నుండి గ్రామంలో ఉన్న కొందరు అంటువ్యాధులు సోకి జ్వరాలు వస్తున్నాయి సమాచారం తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బంగారు పల్లి గ్రామానికి సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులు పరీక్షలు నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా గ్రామంలో గుంతలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు కోరారు. ఇంటి పరిసరాలలో అంటూ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె గ్రామస్తులు సూచించారు. జ్వరాల బారిన పడిన ప్రజలకు శిక్షణ శిబిరంలో వైద్యులు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రాము, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని ఆయా గ్రామా లలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షకాలం అయినందున గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుద్యం నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపీవో సుదర్శన్ పాల్గొన్నారు.

అఖిల భారత రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకుడిగా తలారి సంజీవయ్య

వేల్పూర్,జూలై2 (ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన తలారి సంజీవయ్య అఖిల బారత రైల్వే మజ్దూర్ యూ నియన్ నాయకుడిగా నియమితులయ్యారు. సంజీవయ్య ప్రస్తుతం సికింద్ర బాద్‌లోని రైల్వే నిలయంలో సీనియర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.బుధ, గురు వారాలలో అఖిల భారత మజ్దూర్ యూనియన్ విజయవాడలో జరు గుతున్న మహసభలలో సంజీవయ్య పాల్గొని ప్రసంగించారు.అఖిల భారత రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకుడిగా తమ గ్రామానికి చెందిన సంజీవయ్య నియమితుడైన సందర్భంగా రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అశోక్,గ్రా మమాజీ ప్రజాప్రతినిధులు,దళితసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

యంచ గోదావరి వద్ద పుష్కర ఘాట్‌ను ఏర్పాటు చేయాలి

నవీపేట,జూలై2(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ గోదావరి వద్ద పుష్కర ఘాట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పలువురు గ్రామస్థులు హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. నిజామాబాద్ సరిహద్దున ఉన్న యంచలో అతి పురాతనమైన ఆలయాలు ఉన్నాయని స్థానిక గోదావరి ఒడ్డున పుష్కర ఘాట్ లేకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలలోగా స్థానికంగా పుష్కర ఘాట్‌ను నిర్మించాలని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

● యంచ గోదావరి బ్రిడ్జికి ఇరువైపులా ఇనుప జాలీలు ఏర్పాటు చేయాలి

మండలంలో యంచ గోదావరి రోడ్డు బ్రిడ్జికి ఇరువైపులా ఇనుప జాలీలతో రక్షణ గోడను ఏర్పాటు చేయాలని పలువురు యంచ గ్రామస్థులు బుధవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. వివిధ కారణాలతో గత కొన్ని సంవత్సరాలుగా చాలా మంది రోడ్డు బ్రిడ్జిపై నుండి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారు వివరించారు. స్థానిక యువకులు కలిసి గస్తీ దళాలు ఏర్పాటు చేసుకోవడంతో ఇప్పటి వరకు నదిలో దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడుతున్న వందలాది మందిని కాపాడడం జరిగిందని వారు పేర్కొన్నారు. రోడ్డు బ్రిడ్జికి ఇరువైపులా 6ఫీట్ల ఎత్తులో ఇనుప జాలీలతో రక్షణ గోడను ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేయాలని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి,జూలై2(ఆంధ్రజ్యోతి):కోటగిరిలో బుధవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఐ సునీల్ పట్టుకున్నారు.అనుమతి లేకుండాఇసుకనురవాణా చేస్తుండడంతో ట్రాక్టర్‌నుపోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యాజమాని సంజీవ్ పటేల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భీమ్‌గల్ ఎస్సైకి సన్మానం

భీమ్‌గల్, జూలై2 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందీప్‌ను భారతీయ జనతాపార్టీ ఎన్ఎస్‌యుఐ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్‌శాఖకు సహకరిస్తామని ఈ సందర్భంగా ఎస్ఐకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆరే రవీందర్, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ యోగేశ్వర నర్సయ్య, జిల్లా బీజేవైఎం నాయకులు కొట్టాల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు భూక్యా మోహన్, ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్, మండల ప్రధానాధికారులు హరిప్రసాద్, కర్క నారాయణరెడ్డి, అశోక్, దేవేందర్, మహేందర్, సునీల్, ఎన్ఎస్‌యుఐ నాయకుడు రెహమాన్, శ్రీకాంత్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరు చర్చి చౌరస్తా





అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు



చర్చి చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వృతిచెందిన దృశ్యం

డేంజర్ స్పాట్

- భిక్కనూరు చర్చి చౌరస్తా వద్ద నిత్యం ప్రమాదాలు
- రోడ్డుకు ఇరువైపులా అసంపూర్తిగా సర్వీస్ రోడ్డు
- బ్రిడ్జి నిర్మించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్
- లేదంటే ప్రత్యామ్నాయ మార్గం చూపాలని వేడుకోలు

భిక్కనూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చర్చి చౌరస్తా అంటేనే చుట్టూ గ్రామాల ప్రజలకు హడల్. నిత్యం ప్రమాదాలతో డేంజర్ స్పాట్‌కు కేరాఫ్‌గా మారింది. అక్కడ రోడ్డు క్రాస్ చేద్దామంటే ప్రాణం అరచేతిలో పెట్టుకోవాల్సిందే. ఇదే భిక్కనూరు మండలకేంద్రంలోని 44వ జాతీయరహాదారిపై ఉన్న చర్చి చౌరస్తా వద్ద కూడలి. నాలుగులైన్ల రోడ్డు ప్రారంభమైనప్పటీ నుంచి ఇప్పటివరకు ఈ కూడలిలో చాలా రోడ్డు ప్రమాదాలు జరగగా చాలా మంది మృతిచెందారు. ఈ కూడలి చుట్టూ గ్రామాల ప్రజలకు సెంటర్ పాయింట్‌గా ఉండగా 44వ జాతీయ రహదారిని విస్తరించిన సమయంలో బ్రిడ్జి చేపట్టకుండా కేవలం డివైడర్ మాత్రమే ఇచ్చారు. కాస్త ముందు ఎల్లమ్మ గుడి సమీపంలో బ్రిడ్జి నిర్మించిన దానికి సరైన సదుపాయాలు కల్పించక పోగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న సర్వీస్ రోడ్డును నేషనల్ హైవే అధికారులు పూర్తి చేయకుండా అసంపూర్తిగానే వదిలేశారు. దీంతో గత్యంతరం లేక భిక్కనూరు మండలకేంద్రం వైపు వెళ్లే వాహనదారులు ఇక్కడే డివైడర్ వద్ద రోడ్డు దాటుతుండగా నిత్యం ఏదోవిధంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు పోలీసులు ఎన్నివిధాలుగా ప్రయత్నించిన ఈ స్థలంలో మాత్రం రోడ్డు ప్రమాదాలను ఆపలేక పోతున్నారు. ఈ చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మించాలని గత చాలా సంవత్స రాలుగా పట్టణ ప్రజలతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఏమాత్రం స్పందిం చడం లేదు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డున పడ్డ ఎన్నో కుటుంబాలు..

ఈ స్థలంలో జరిగినా చాలా ప్రమాదాల్లో ఇంటి పెద్దదిక్కు మరణించిన కుటుంబాలు ఎన్నో రోడ్డున పడగా, చేతికందిన కొడుకులు మరణించిన కుటుంబాల బాధ వర్ణణాతీతం. ఈ స్థలంలో ఇప్పటివరకు చాలామంది మరణించగా అంతకంటే ఎక్కువ సంఖ్యలో గాయపడినవారున్నారు. మరణించిన వారి కుటుంబసభ్యులైతే ఈ చౌరస్తాను తలుచుకుంటేనే భయాందోళనకు గురవడంతో పాటుగా జరిగిన ప్రమాదాన్ని గుర్తుచేసుకుంటూ రోదిస్తున్న పరిస్థితి ఉంది.

రోడ్డుకు ఇరువైపులా అసంపూర్తిగా సర్వీస్ రోడ్డు


చర్చి చౌరస్తా వద్ద కాకుండా ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఉన్న బ్రిడ్జి కింది నుండి భిక్కనూరు వైపు వెళ్దామంటే రోడ్డుకు ఇరువైపుల ఉన్న సర్వీస్ రోడ్డును నేషనల్ హైవే అధికారులు పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. దీంతో మట్టిరోడ్డుపై చెట్లు మొలకెత్తి రోడ్లు ఇరువైపుల అధ్వానంగా తయారయ్యాయి. దీంతో గత్యంతరం లేక చర్చి చౌరస్తా వద్దనే వాహనదారులు రోడ్డు దాటుతున్నారు. రోడ్డుపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో రోడ్డుదాటుతున్న సమయంలో ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సర్వీస్ రోడ్డును ఇప్పటికైనా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మించాలని గత చాలా సంవత్సరాలుగా డిమాండ్..

భిక్కనూరు మండలకేంద్రంలోని 44వ జాతీయరహదారిపై చర్చి చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మించాలని పట్టణ ప్రజలతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ ఆందోళలు చేస్తున్న హైవే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.గతంతో ఈ చర్చి చౌరస్తా వద్ద జాతీయరహదారి దిగ్బంధించిన సంఘటనలు ఉన్నాయి. ఆందోళన సమయంలో బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హైవే అధికారులు హామీ ఇచ్చిప్పటికీ ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి చర్చి చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం..

- ఆంజనేయులు, ఎస్సై భిక్కనూరు



భిక్కనూరు మండలంలోని ఆయా ప్రాంతాల వద్ద రోడ్డు ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే ఆయాగ్రామాల వద్ద బారికేడ్ల ఏర్పాటు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. చర్చి చౌరస్తా వద్ద సైతం డ్రమ్ములు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నాం. వాహనాదారులు సైతం రోడ్డు దాటుతున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలి. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మట్ ధరించాలి.

బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి

- బద్రి, భిక్కనూరు



భిక్కనూరు చర్చి చౌరస్తా వద్ద 44వ జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కు వగా జరుగుతున్నాయి. ఈ స్థలంలో బ్రిడ్జి నిర్మించాలని చాలా సంవత్సరాలుగా తాము ఆందోళన చేస్తున్న హైవే అధికారులు స్పందించడం లేదు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి లేకపోవ డంతోనే ప్రమాదాలకు నెలవుగా మారింది. ఇప్పటికైనా ఈ ప్రాం తంలో హైవే అధికారులు బ్రిడ్జి నిర్మించాలి. లేని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

అంతా కలిసికట్టుగా..

- కులమతాలకు అతీతంగా పండుగలు
- ఆదర్శంగా నిలుస్తున్న గండివేట్‌గ్రామం
- గ్రామస్థులంతా కలిసి కందూరును నిర్వహించుకోవడం ఆనవాయితీ
- రేపటి నుంచి కాసిందుల సవాల్ ఉత్సవాలు

గాంధారి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో ఉన్న దర్గా వద్ద ప్రతీ సంవత్సరం ఒకరు మొక్కిన మొక్కులు కందూరు రూపంలో చెల్లించుకుంటారు. ఎక్కువగా ప్రతి శుక్రవారం దర్గా వద్ద ప్రత్యేకంగా పండుగను భక్తులు నిర్వహిస్తారు. గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో చాలా సంవత్సరాలుగా ఇక్కడ దర్గాను దర్శించుకోవడం ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పీర్ల పండుగ కంటే ముందు ఎప్పుడైన మొక్కులను ఈ దర్గా వద్ద చెల్లిం చుకుంటారు. దీంతో పాటు గండివేట్ గ్రామంలోనిదర్గా వద్ద సంవత్స రంలో ప్రతిరోజు కూడా దర్గా వద్ద మొక్కులను చెల్లించుకుని కందూరు నిర్వహిస్తుంటారు. దీంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన భక్తులు మొక్కులే పనులవుతాయని నమ్మకంతో పీర్లపండుగకు ఒకరోజు ముందుగానే గండివేట్ గ్రామానికి వచ్చి ఉంటారు. గ్రామంలో నిర్వహించే ఈ పండుగకు ఓ ప్రత్యేకత ఉంది రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్రలోని ముంబాయితో పాటు ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో గ్రామానికి వచ్చి పండుగను జరుపుకుంటారు.ఈ పండుగకు గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు కూడా తమ ఇళ్లను రంగులతో శుద్దిచేసుకుని పండుగ పూర్తి అయ్యేవరకు నియమాలు పాటిస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. సీతాయిపల్లి, గండివేట్ గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలో ప్రతీ ఇంట్లో ఒకరికి కాశీందుల పేర్లు వచ్చేలా కా అనే అక్షరంపై పేర్లు ఉంటాయి. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం,ఆదివారం, బుధవారాల్లో నిర్వహించే మొహరం పండుగ పీర్లను ముస్తాబ్ చేస్తారు. ఈ సందర్భంగా పీర్లను కూర్చుండబెట్టి దగ్గర రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి పీర్లను ఏర్పాటుచేస్తారు. ఉత్సవాలకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను భక్తులకు ఏర్పాటుచేస్తుంటారు. ఈ ప్రాంతంలో దుకాణాల సముదాయాలు ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల వసతులను కల్పిస్తారు.



గండివేట్ గ్రామంలో కాసిందుల్ల సవార్‌కు ముస్తాబైన పీర్లు

పీర్లపండుగను ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు

కాసిందుల్ల పండుగకు ఓ చారిత్రాత్మక నేపథ్యం ఉంది. మహారాష్ట్ర ప్రాంతాల నుంచి దొంగలు పీర్లను దొంగిలించుకుని వస్తుండగా గండివేట్ గ్రామ శివారులోని అటవీప్రాంతంలోకి రాగానే దొంగలకు దాహం వేయడంతో పీర్లను బండరాళ్లపై నిలబెట్టి నీళ్లు తాగడానికి వెళ్లారు. ఆ తర్వాత దొంగలు వచ్చి పీర్లను అక్కడి నుంచి తీసుకెళ్లేం దుకు ప్రయత్నం చేయగా అక్కడి నుంచి కదలలేదు. దొంగలు ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో పీర్లను అక్కడే వదిలేశారు. దొంగలకు పీర్లు కదలకపోవడంతో వెను తిరుగగానే వాంతులు, విరేచనాలు అయినట్లు పూర్వికులు తెలిపారు. అప్పుడు పీర్ల పండుగను ముందు అక్కడ కొంతమంది పీర్లను చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న గ్రామస్తులు పీర్లకు పూజలు నిర్వహించారు. అప్పట్నుంచి పీర్ల పండుగ కంటే ముందే కాసిందుల్లా సవార్ నిర్వహిస్తుంటారు. ఇక్కడ కాసిందుల్లా సవార్ ఉత్సవాలకు ప్రజలకు పెద్ద ఎత్తున కందూరు మేకలతో చేసుకుంటారు. ఆనాటినుంచి కాసిందుల ఉత్సవాలకు ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తారు.

చాలా సంతోషంగా నిర్వహిస్తాం

- ఉప్పు సాయిలు, గండివేట్



వివిధ గ్రామాల నుంచి గాంధారి మండలం గండివేట్‌లో నిర్వహించే కాసిందుల్లా సవార్‌కు తప్పనిసరిగా బంధువులను పిలుచుకోవడం ఆనవాయితీ. ఎన్ని పనులున్న ఇక్కడ పండుగను ఘనంగా నిర్వహిస్తాం. ఇక్కడ గతంలో ఎడ్లబండ్లపై గండివేట్ గ్రామానికి వచ్చేవాళ్లు ఇప్పుడు కూడా పండుగకు వాహనాల్లో వస్తుంటారు. అందరికి వసతులు ఏర్పాటుచేస్తాం.

కాసిందుల పేర్లు అధికం

- షాదుల్,గండివేట్



గాంధారి చుట్టు పక్కల గ్రామాల వారు కూడా కాసిందుల పేర్లు వచ్చేవిధంగా క అక్షరంపైనే అధికంగా పేర్లు పెడతారు. ఇక్కడ అన్ని వర్గాల,మతాల వారు పండుగలను కలిసికట్టుగా నిర్వహించుకుంటాం.



పంట పొలాల్లో మద్యం సీసాలు కుప్పలుగా వేసిన దృశ్యం

మద్యం సీసాలు రైతుల పాలిట శాపాలు

- రైతులు, మూగజీవాలకు పొంచి ఉన్న ప్రమాదం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రబీ పంటలు చేతికందాక రైతులు కాస్త సేద తీరుతారు. వేసవీకాలంలో పంట పొలాలు ఖాళీగా మారతాయి. వేసవీకాలం అత్యధికంగా మద్యం ప్రియులు గుంపులు గుంపులుగా ఆరు బయట పంటపొలాల్లో సరదాగా సిట్టింగులు వేసి పార్టీలు చేసుకోవడం ఇటీవల అధికమవుతుంది. ఎల్లారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిత్యం పంట పొలాలలో మద్యం సీసాలు తాగి పారేయడం అధికంగా కనిపిస్తుంది. కళ్యాణి, తిమ్మారెడ్డి, వెల్లుట్ల గ్రామశివారులో ప్రధాన రహదారి పక్కనే పంట పొలాలలో తాగుబోతులు సిట్టింగులు వేసి మద్యం తాగుతున్నారని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. పంట పొలాలు ఖాళీగా ఉనన వేసవీకాలంలో అంతా ఈ విధంగా యథేచ్ఛగా ఎక్కడా చూసిన మద్యం సీసాలే దర్శనమిస్తున్నాయి. ఎప్పుడైనా ఎక్కడైనా ఖాళీగా పొలాలు కనిపిస్తే కొంతమంది తాగుబోతులు అదే అల వాటుగా కూర్చుని మద్యం తాగుతుంటారు. వాటితో రైతులు పంటలు సాగు చేస్తున్న సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఆకతాయిలు తాగి పారేసిన ఖాళీ సీసాలను పగుల గొట్టి సరదా పడుతుంటారు. వారి సరదా రైతులకు, మూగజీవాలకు శాపంగా మారుతుంది. వర్షాకాలం జూన్, జూలై మొదలవగానే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. పంట పొలాల్లో విచ్చలవిడిగా తాగు బోతులు, ఆకతాయిలు పగులగొట్టిన గాజుసీసాలు చాలా పదునుగా అత్యంత ప్రమాదంగా మారుతాయి. వాటిని గుర్తించిన రైతులు అవి ఏర వేసి తొలగించడానికి నానా కష్టాలు పడాల్సి వస్తుంది. కొన్ని పదునైనా సీసా ముక్కలు దుక్కిన దుక్కుల్లో పొలం అంతా వ్యాపించి నాటు వేసే సమయంలో రైతులకు, రైతు కూలీలకు నాగలితో దున్నే ఎద్దుల కాళ్లకి నాటు వేసే కూలీలకు గుచ్చుకుంటే ఆ బాధ ఎలా ఉంటుందో ఊహించుకోవడానికి అత్యంత ఘోరంగా ఉంటుంది. మద్యం ప్రియులు వేసవీకాలంలో ప్రశాంతమైన వాతవరణం చట్లటిగా ఆరు బయట సిట్టింగు అంటు కొంతమంది కలిసి గుంపులు గుంపులుగా మిత్రులతో కలిసి ఊరుబయట పంటపొలాలలో మద్యం తాగుతూ పొలం అంతా సీసాలతో నిం పేస్తున్నారు. అవి వర్షాకాలంలో అపాయకరంగా మారుతున్నాయి. పగిలిన సీసా ముక్కలు ఏరిపారేయడం రైతులకు సవాలుగా మారుతుంది. విచ్చల విడిగా పెరిగిన బెల్టుషాపులతో ప్రభుత్వ అదాయం పెరగడం ఏమోగానీ రైతులకు జరిగే నష్టం తీవ్రంగా ఉంటుంది. ఆచితూచి అడుగేసే మనుషులకే ఇంత ప్రమాదకరమైతే దుక్కిదున్నే కాడేద్దులకు ఎంత ప్రమాదం పొంచి ఉందో అర్థమవుతుంది. మద్యం సీసాల వలన కలిగే అనర్థాలను ప్రమాదాలను పసి గట్టి మూగజీవాల కోసం, రైతుల కోసం విచ్చలవిడిగా పంట పొలాల్లో మద్యం సీసాలను వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మద్యం సీసాలు ప్రమాదకరంగా మారుతున్నాయి..

- భూమయ్య, రైతు కళ్యాణి



మా పంట పొలం ప్రధానరోడ్డుకు సమీపంలో ఉంటుంది తాగుబోతులు పగలు, రాత్రిఅనే తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు మద్యం తాగి ఆ సీసాలను అక్కడే పగుల గొట్టడంతో ఆ పదునైనా సీసాముక్కలు మాకు ప్రమాదకరంగా మారుతున్నాయి. వాటిని ఏరివేయడం మాకు సవాలుగా మారుతుంది. పంట సాగు పనులు చేసుకునే క్రమంలో పగిలిన సీసా ముక్కలతో తమకు అపాయం కలుగుతుంది.

ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న బోధన్ డిపో మేనేజర్

బోధన్‌రూరల్, జూలై2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బోధన్ డిపో పరిధి నుండి ప్రయాణికుల సౌకర్యార్థం దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి బోధన్ నుండి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణచలానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత తిరుగు ప్రయాణంలో అల్లంపూర్ జోగులంబ దర్శనం చేసుకుని తిరిగి 11వ తేదిన బోధన్‌కు బస్సు చేరుకుంటుందన్నారు. 5వ తేదిన బోధన్ ఆర్టీసీ డిపో నుండి ఉదయం 9గంటలకు సోలాపూర్, తుల్జాపూర్ మీదుగా పండరీపూర్ చేరుకుని దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో గానుగాపూర్, బీదర్ నరసింహ స్వామి దర్శనం చేసుకుని బోధన్‌కు చేరుకుంటుందన్నారు. ఒక్కో ప్రయాణికుడికి డీలక్స్ బస్సు చార్జి రూ.1700 ఉంటుందన్నారు. 5, 12, 19, 26 తేదీలలో ప్రతీ శనివారం మామిడిపల్లి అపురూప వెంకటేశ్వర స్వామి టెంపుల్, ధర్మపురి, కొండగట్టు, వేములవాడకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ డీలక్స్ బస్సు నడుపబడుతుందన్నారు. ఉదయం 5గంటలకు బయల్దేరి రాత్రి 10గంటలకు బస్సు చేరుకుంటుందన్నారు.ఒక్కో ప్రయాణికుడికి చార్జి రూ.700లు ఉంటుందన్నారు. కావున ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వంతెన నిర్మించారు.. రోడ్డు వేయడం మరిచారు!

- నిధుల్లేక నిలిచి పోయిన అప్రోచ్ రోడ్డు పనులు
- వంతెన నిర్మాణం పూర్తయి రెండున్నరేళ్లు గడిచినా ముందుకు సాగని పనులు

సిరికొండ, జులై 2 (ఆంధ్రజ్యోతి): వంతెన నిర్మాణ పనులు పూర్తయి రెండున్నర - మూడేళ్లు కావస్తున్నా అప్రోచ్ రోడ్డు పనులు వేయించడంలో అధికారులు విఫలమయ్యారు. రోడ్డు నిర్మాణం కాపోవడానికి ప్రధాన కారణం నిధులు లేకనే నిలిచిపోయినట్లు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ఎమ్మెల్యే ఆర్టీటి చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ పంది మడుగు - దూప్య తండాల మధ్య గల వాగుపై వంతెని ర్మాణానికి కోటి 50 లక్షలు మంజూరు చేయించారు. పనులు కూడా పూర్తయి రెండున్నరేళ్లు పూర్తయ్యింది. ఆనాటి నుంచి వంతెనకు అటు ఇటు వైపుల అప్రోచ్ రోడ్డు నిర్మించలేక పోయారు. పందమడుగు నుంచి దూప్య తండాకు వెళ్లాలన్న, దూప్య తండా నుంచి పంది మడుగు మీదుగా సిరికొండ రావాలన్న అప్రోచ్ రోడ్డు అవరం అత్యవసరం ఉంది. అప్పట్లో కాంట్రాక్టర్ కొంత మేరకు రోడ్డు వేసిన చేయాల్సినంత పని చేయలేక పోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. తండా వాసులు కూడ కొంత మేరకు రోడ్డు వేసుకుని రాక పోకలు సాగిస్తున్నారు. వంతెన గోడలకు అనుకుని మట్టిని వేయక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెపుతున్నారు. వంతెన పనులు పూరతయ్యి రెండున్నర, మూడేళ్లు కావస్తున్న ప్పటికీ అధికారులు కాని ప్రజా ప్రతినిధులు కాని అప్రోచ్ రోడ్డును బాగు చేయించాలనే ఆలోచన రాక పోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు అంటున్నారు.



మట్టిని పోయక పోవడం వల్ల ప్రమాదకరంగా మారిన వంతెన

అప్రోచ్ రోడ్డు నిర్మించాలి..

వంతెనకు రెండు వైపులా అప్రోచ్ రోడ్డు వేయించాలని దూప్య తండా గిరిజనులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల తండా వాసుల కోరిక నెరవేరిందని అనుకుంటున్న గిరిజనులకు అప్రోచ్ రోడ్డు వేయక పోవడం ఆందోళన కలిగిస్తుంది. అప్పుడప్పుడు చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని తండా వాసులు చెపుతున్నారు. అందుకని అధికారులు అప్రోచ్ రోడ్డు వేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిధులు సరిపోకనే పనులు నిలిచి పోయాయి

అప్రోచ్ రోడ్డు వేయడానికి కావలసిన నిధులు సరిపోక పోవడం వల్లె నిర్మించలేదని సమాచారం. వాస్తవానికి వంతెన ప్రతిపాదనలు హైలెవల్ లేదని బావించిన ఇంజనీరింగ్ అధికారులు రివైజ్ చేసి వరద నీటి ప్రవాహం అధికంగా ఉంటుందని గ్రహించి వంతెన ఎత్తు పెంచడం వల్ల మంజూరైన నిధులు సరిపోలేదని అధికారులు చెపుతున్నారు. నిధులు సరిపోకపోవడం వల్లే పనులు చేయలేదని సమాచారం.

నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం..

అదనపు పనులు చేయడానికి నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని పంచాయతీ రాజ్ డీఈఈ అహ్మద్ హుస్సేన్ చెప్పారు. వంతెనకు రెండు వైపుల వంద మీటర్ల చొప్పున అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో పాటు సిమెంట్ కాంక్రిట్‌తో సైడ్ వాల్స్ నిర్మాణం, వంతెనకు అటు, ఇటు మధ్యలో సిమెంటు రోడ్డు వేయాల్సిన దాని కోసం కోటి 20 లక్షలు కావాలని ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన చెప్పారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని డీఈఈ అహ్మద్ హుస్సేన్ చెప్పారు.

దూప్య తండా వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పనులు నిర్మించాలి

- మాలవత్ మహేందర్

దూప్య తండాకు వెళ్లే వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు నిర్మాంచాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాలవత్ మహేందర్ ప్రభుత్వాన్ని కోరారు. అప్రోచ్ రోడ్డు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డు వేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


సోమారంపేట్‌లో గోరింటాకు సంబరాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

గోరింటాకు సంబరాలు

మాచారెడ్డి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమారంపేట్ ఉన్నత పాఠశాలలో ఆషాడమాస గోరింటాకు సంబరాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థినులు గోరింటాకు తీసుకొచ్చి పాటలుపాడుతూ ఒకచోట నూరి పెట్టుకున్నారు. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం సుర భాస్కర్ మాట్లాడుతూ గోరింటాకు సంస్కృతి గత చాలా సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుందని అన్నారు. గోరింటాకు ఆకులను మాత్రమే వాడుకోవాలని, రసాయనాలతో తయారు చేసిన వాటికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం గోరింటాకు ప్రాముఖ్యతను, ఆరోగ్యానికి చేసే మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హుండీ లెక్కిస్తున్న దృశ్యం

చాముండేశ్వరీ దేవి ఆలయ హుండీ లెక్కింపు

దోమకొండ, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరీ దేవి ఆలయ హుండీని బుధవారం లెక్కించినట్లు ఆలయ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్దారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయశాఖ పరిశీలకురాలు కమల ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కించగా రూ.95,344ల అధాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నార్ల వెంకటేశం, పి.రమేష్, శ్కర్‌రెడ్డి, పున్న లక్ష్మణ్, చింతల రాజేష్, కర్రోళ్ల శ్యాంగౌడ్, కదిరి గోపాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు, నిమ్మ బాల్‌రాజు, పూజారీ శరత్‌చంద్రశర్మ, ఈవో ప్రభు పాల్గొన్నారు.

కేజీవీల్స్ ట్రాక్టర్లు రోడ్డుపై నడపొద్దు

సదాశివనగర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ యాజమానులు వ్యవసాయ పనుల నిమిత్తం కేజీవీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే ట్రాక్టర్‌ను సీజ్ చేయడంతో పాటుగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సదాశివనగర్ ఎస్సై నంజిత్ హెచ్చరించారు. బుధవారం ఎస్సై మాట్లాడుతూ మండల కేంద్రంలోనే కాకుండా మండలంలోని ఆయా గ్రామాల్లో కేజీవీల్స్‌తో రోడ్లపై ట్రాక్టర్లను నడుపుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని, కేజీవీల్స్ రోడ్లపై నడపటంతో రోడ్లు పాడవటమే కాకుండా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోంటారని అన్నారు. గ్రామాల్లో కానీ మండలకేంద్రంలో కానీ రోడ్లపై కేజీవీల్స్ నడిపినట్లు కనిపిస్తే తమకు సమాచారం అందివ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.


ఎల్లారెడ్డి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనుల పరిశీలన

ఎల్లారెడ్డి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను బుధవారం చీఫ్ ఇంజనీర్ టి. శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలని పనుల్లో జాప్యం జరగకుండా వేగంగా జరిగే విధంగా చూడాలని డిఈ వెంకటేశ్వర్లుకు సూచించారు. ఆయనతో పాటు యస్.ఈ. మల్లేష్, ఏఈ రాజేష్ బాబు తదితరులు ఉన్నారు.


టీటీడీలో శ్రీవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పోచారం

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం

బీర్కూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని బుధవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. స్వామి వారిని అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


దర్కిలో రైతులకు సభ్యత్వం అందిస్తున్న సొసైటీ చైర్మన్ దివిటీ శ్రీనివాస్

సహకార సంఘ వారోత్సవాలు

నసురుల్లాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుర్కి గ్రామంలో బుధవారం సహకార సంఘంలో సహకార సంఘ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్కి సొసైటీ ఆధ్వర్యంలోని రైతులకు సహకార సంఘం సభ్యత్వాన్ని అందించారు. సహకార సంఘ సభ్యత్వం తీసుకోవడం వలన రైతులకు కలిగే ఉపయోగాలను సొసైటీ అధ్యక్షుడు దివిటి శ్రీనివాస్ యాదవ్ వివరించారు. అనంతరం సంఘం వారోత్సవాలను పురస్కరించుకొని మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సుధాకర్, సిబ్బంది నరేష్, స్థానిక నాయకులు రైతులు, పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వివరాలు అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్


బీర్కూర్‌లో ఇళ్ల నిర్మాణానికి మార్క్ఔట్ ఇస్తున్న దృశ్యం


డోంగ్లీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల తనిఖీ

నిజాంసాగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి స్థానిక తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. బుధవారం నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె భూభారతిలో వచ్చిన దరఖాస్తు వివరాలను స్థానిక తహసిల్దారును అడిగారు. మండలంలో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడుగగా మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులో 1195 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 306 మంది దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేశామని, మరో 87 మంది దరఖాస్తుదారులకు నోటీసులు ఇవ్వను న్నట్లు తహసీల్దార్ వివరించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం అయ్యేటట్లు చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. గ్రామాలలో పకడ్బందీగా దరఖాస్తుదారుల పెట్టుకున్న భూములను మోకాపై పరిశీలించాలని ఆమె ఆదేశించారు. కార్యాలయంలో తహసీల్దార్ బిక్షపతి, సీనియర్ అసిస్టెంట్ విజయ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, సర్వేయర్ శ్రీకాంత్‌లు ఉన్నారు.

బీర్కూర్: ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌవుట్ ఇచ్చిన వెంటనే లబ్ధిదారులు పనులు మొదలుపెట్టాలని ఎంపీడీవో మహబూబ్ సూచించారు. బుధవారం ఎంపిడిఓ బీర్కూర్ మండల కేంద్రంలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇళ్ల నిర్మాణానికి మార్కౌవుట్ ఇచ్చారు. అలాగే ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందజేస్తున్నామన్నారు. లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంటకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మద్నూర్: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలతల్లో తేడాలు రావొద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టరీ సూచించారు. బుధవారం డోంగ్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతిలో వచ్చిన 98 దరఖాస్తులలో ఎన్ని దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 400 చదరపు అడుగుల విస్తర్ణంలో 600 మించకుండా విస్తీర్ణంలోనే ఇల్లు నిర్మాణం చేపడితే బిల్లులు చెల్లిస్తారని సూచించారు. కొలతల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ సారి ఇందిరమ్మ ఇళ్ళ కోసం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చిందని సూచించారు. ఇళ్ళకు ముగ్గు పోసినప్పటి నుంచి బేస్‌మెంట్, స్లాబ్ గోడలు, ప్లాస్టిక్ పూర్తయిన తరువాత ఇలా వివిధ దశలో ఆ యాప్ ద్వారా నిర్మాణ తీరు తెన్నులను ఫోటోలు తీసి అధికారులు అప్‌లోడ్ చేస్తారని సూచించారు. ముగ్గు పోసినప్పుడు తీసిన లోకేషన్‌కు తరువాత వివిధ దశల్లో తీసిన లోకేషన్‌కు సరి పోలితేనే బిల్లులు వస్తాయని వెల్లడించారు. ఆయనతో పాటు తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ సాయిబాబా తదితరులు ఉన్నారు.

నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారుల తీరు..


నెమలిలో జన సంచారం, మధ్యన వంగి ఉన్న స్తంభం


దుర్కి పంట పొలాల్లో వంగిన స్తంభం

నసురుల్లాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని విద్యుత్ అధికారులు తీరు ప్రజలకు అందించే సేవలను నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తుంది. గత నాలుగు రోజుల క్రితం ఎస్సీ శ్రావణ్‌కుమార్ విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించి స్థానికంగా ఉన్న స్తంభాలను సరి చేయాలంటూ సూచించారు. కాని దీనిని పెడచెవిన పెడుతూ స్థానిక అధికారులు విద్యుత్ స్తంభాల వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. మండలంలోని నెమలి గ్రామంలో జనసంచారం ఉన్న ప్రాంతంలో విద్యుత్ స్తంభం ఏటవాలుగా ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేసినా కూడా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎస్సీ మాటలను బేఖాతర్ చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మోటార్ సైకిల్

● ఘటన స్థలిలో ఇద్దరు మృతి ● మరొకరి పరిస్థితి విషమం

పెద్ద కొడప్‌గల్,జూలై 2(ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ మండలం జగన్నాథ్‌పల్లి గ్రామ శివారులో 161 వజాతీయ రహ దారిపై ఆగి ఉన్న కంటెయినర్‌ను మోటార్ సైకిల్ డీకొట్టడంతో ఇద్దరూ యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన ఒకటి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం వివరాలు..... పెద్ద కొడప్‌గల్ మండలం జగన్నాథ్‌పల్లి శివారులో రాత్రి బోలెరో మరో వాహనం డీకొన్నాయి. ఇందుకు సంబందించిన క్షతగాత్రులను పోలీసులు, హైవే సిబ్బంది ఆసుపత్రికి తరలించి మరో ప్రమాదం చోటు చే సుకోకుండ బారికే డ్లు, ఇండికేషన్లు ఏర్పాటు చేశారు. ఇదే క్రమంలో జుక్కల్ మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన పానుగంటి వెంకట్ (21), మంగలి గణేష్ (19) తో పాటు బిచ్కుంద మండల కేంద్రానికి నవీన్ (21) లు పెద్ద కొడప్‌గల్ వైపు నుండి జగన్నాథ్‌పల్లి వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తు ఆగి ఉన్న కంటెయినర్‌ను డీకొట్టారు. వీరు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ వేగంతో కంటెయినర్ ను డీకొట్టడంతో మహమ్మబాద్‌కు చెందిన వెంకట్, బిచ్కుందకు చెందిన నవీన్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన మంగలి గణేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో బాన్ స్వాడ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేస్తున్నారు.


లారీని డీకొట్టిన మోటార్ సైకిల్

ఏఐసీసీ అధ్యక్షుడి సమావేశాన్ని విజయవంతం చేయాలి

● టీపీసీసీ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌గుప్త

కామారెడ్డిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి):హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మెళనంకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వస్తున్నాడని సమావేశాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌గుప్త కోరారు. బుధవారం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు మార్కెట్ కమిటి సభ్యులు కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుపాలని సూచించారు. జిల్లాలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్‌గౌడ్, టౌన్‌ప్రెసిడెంట్ పండ్లరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీను, ఓబీసీ సెల్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సిరాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భిక్కనూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని 44వ జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడిక్కడే మృతిచెందారు. వివరాల్లోకి వెళ్లితే మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ(54) భిక్కనూరు మండలంలోని జంగంపల్లిలో గల విజయసాయి ల్యాబరేటరీస్‌లో ఇంజనీరింగ్ విభాగంలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తూ జంగంపల్లిలోనే కుటుంబంతో సహా నివాసముంటున్నాడు. తన స్వగ్రామం అక్కన్నపేట్‌కు స్వంత పనుల నిమిత్తమై బుధవారం ఉదయం తన బైక్‌పై వెళ్లి తిరిగి విధులకు హాజరయ్యేందుకు వస్తుండగా భిక్కనూరు చర్చి చౌరస్తా వద్ద హైదారాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ కిందకు బైక్ వెళ్లగా తీవ్రగాయాలై ఆయన అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబసభ్యులకు సమాచారాన్ని అందజేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రమాదం కారణంగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను సిబ్బందితో పునరుద్దరించారు. మృతుడికి భార్య యాదమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పుట్టిన రోజు మృత్యు ఒడిలోకి..

● ఫిలిప్పిన్స్‌లో జిల్లా యువకుడి మృతి ● విషాదంలో కుర్లా గ్రామం


యోగేష్(ఫైల్)

మద్నూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం కుర్లా గ్రామానికి చెందిన యోగేష్(23) మూడు సంవత్సరాల కిందట పిలిప్పిన్స్‌కు ఎంబీబీఎస్ చదువుల కోసం వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు అతని బంధువులు తెలిపారు. ఇటీవల కళాశాలకు సెలవులు ఇవ్వడంతో స్వగ్రామమైన కుర్లా గ్రామానికి వచ్చి 15 రోజుల కిందటే తిరిగి పిలిప్పిన్స్‌కు వెళ్లాడు. బుధవారం ఉదయం 8 గంటలకు అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఛాతిలో నొప్పి వస్తుందని తండ్రి రాజేందర్‌కు చెప్పాడు. ఆస్పత్రికి వెళ్లాలని సూచించడంతో స్నేహితుల సహాయంతో ఆస్పత్రికి వెళ్లాడు. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. యోగేష్ మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని తండ్రి రాజేందర్ కోరాడు. పుట్టిన రోజే మృత్యుఒడిలోకి యోగేష్ చేరుకోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

రాజంపేట మండలాన్ని సందర్శించిన డీఆర్‌డీఓ

రాజంపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి):రాజంపేట మండల కేంద్రంతో పాటు గుండారం గ్రామాన్ని బుధవారం డీఆర్‌డీఓ సురేందర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవం సందర్భంగా పాఠశాలలో మొక్కలునాటి పాఠశాల ఆవరణలో కిచెన్‌గార్డెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రెవెన్యూ ప్లాంటేషన్ గ్యాప్ లేకుండా మొక్కలు నాటాలని ఫారం ఫండ్స్‌చెక్ డ్యామ్స్ నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రఘురాం,ఏపీఓశృతి, టీఏభాస్కర్,పంచాయతీ కార్యదర్శులు అశోక్‌కుమార్, వంశీ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

గాంధారి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గాంధారి మండల కేంద్రంలో బుధవారం కళ్యాణలక్ష్మీ చెక్కులను తహసీల్థార్ రేణుక చౌహన్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా గాంధారిలో 9 చెక్కులను లబ్దిదారులకు అందించారు. ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పేదలకు అందిస్తుందని తెలిపారు.ఈ చెక్కులను బ్యాంక్ ఖాతాలో జమచేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి

నసురుల్లాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి మినీ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం ఎంఈఓ చందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి బాలికలకు గుడ్డు పెట్టకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది ప్రారంభం నాటి నుండి సంబంధిత కాంట్రాక్టర్ గుడ్డు సరఫరా నిలిపివేశారని నిర్వాహకులు చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నత అధికారులకు నివేదిక పంపించి విద్యార్థిలకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రమాదంగా ఉండాలి

● వైద్యాధికారి డాక్టర్ సురేష్

రామారెడ్డి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆరోగ్యం పట్ల ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆసుపత్రిలో మాట్లాడారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవడం, శుభ్రపరిచిన గోరువెచ్చని నీటిని తాగడం మంచిదన్నారు. ఈ సీజన్‌లో అందరు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవసరం ఉన్నందున వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి వైద్యాధికారి డాక్టర్ సురేష్ వివరించారు.

అటవీ భూముల కబ్జాపై అటవీశాఖ సీరియస్

లింగంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : గత సంవత్సర కాలంగా అటవి భూములను కబ్జా చేస్తున్న వారిపై గత రెండు రోజులుగా అటవిశాఖ అధికారులు సీరియస్‌గా వ్యవహరిస్తున్నారు. మంగళవారం లింగంపేట మండలంలోని ముస్తాపూర్ శివారులోని 650కంపార్ట్ మెంట్‌లో కొందరు గిరిజనులు కబ్జా చేసిన 15ఎకరాల అటవి భూమని ఫారెస్ట్ అధికారులు స్వాదీనం చేసుకోగా బుధవారం లింగంపేట మండలంలోని బాణాపూర్‌తండాలో అక్రమంగా సాగు చేస్తున్న 7ఎకరాల అటవి భూమిని స్వాదీనం చేసుకున్నారు. అటవి భూములు అక్రమంగా కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు సెక్షన్ అధికారి భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో బీట్ అధికారిణి శ్రీజ, శేఖర్, నవ్య, పర్‌వీన్‌లతో పాటు అటవి సిబ్బంది ఉన్నారు.

వైద్యులకు ఘనంగా సన్మానం

కామారెడ్డిటౌన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి రోటరీక్లబ్‌లో డాక్టర్స్ డే ను పురస్కరించుకుని బుధవారం వైద్యులను రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో గౌరవనీయమైన వృత్తి ఏదైన ఉంది అంటే అది డాక్టర్ వృత్తి అని అన్నారు. డాక్టర్ దైవంతో సమానమని అలాంటి వైద్యులను సన్మానించుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీయంహెచ్‌వో చంద్రశేఖర్, రమణ, ప్రెసిడెంట్ శంకర్, సెక్రటరీ సబ్బని కృష్ణహరి, ట్రెజరర్ వెంకటరమణ, ప్రోగ్రాం చైర్మన్ వెంకట్రాజం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీ సమ్మె నోటీసు

మద్నూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ మండల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు ఒక్కరోజు సమ్మె కోసం మద్నూర్ మండల ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి నోటీసు అందజేశారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మద్నూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులందరూ ఒక్కరోజు సమ్మెలో పాల్గొంటామని తెలియజేస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందనీ. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం. జిల్లా కార్యదర్శి. సరస్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలోసురేష్ గొండ,ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - కన్నప్ప
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేరులు

బాన్సువాడ

మహేశ్వరి - కుబేర
వెంకటేశ్వర - కన్నప్ప



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

